భూ సమస్యలున్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

విశ్వంభర, మహబూబాబాద్ : సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం, గార్ల, డోర్నకల్, మండలలు గొల్లచర్ల, ములుకనూరు, కొత్తపేట, లలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం లో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ కు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, జూన్ 20 వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు, గతంలో తమ పరిధిలో లేని అనేక సమస్యలకు ఈ కొత్త చట్టంలో అనేక మార్గాలు ఉన్నాయని తెలిపారు సులభంగా క్షేత్రస్థాయి లో సమస్యలు పరిధిలో పరిష్కరించడం కోసం ప్రవేశపెట్టి మొదటిసారి పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదస్సులు జరుగుతూ ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామలలో షెడ్యూలు ప్రకారం ముందస్తుగా సమచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తాహసిల్దార్లు, నాగరాజు, ఇమ్మానియేల్, శారద, తదితరులు ఉన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

విశ్వంభర, హైదరాబాద్: ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అడ్లూరిని అభినందించి, ఆశీర్వదించిన మంత్రి దామోదర.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన మంత్రి దామోదర. సామాజిక న్యాయానికి కేరాఫ్ కాంగ్రెస్ అని పేర్కొన్న దామోదర ఎస్సీ వర్గీకరణ, కుల గుణన, బీసీల రిజర్వేషన్ల పెంపు, మంత్రి వర్గంలో నలుగురు ఎస్సీలకు స్థానం కల్పించడం, స్పీకర్‌గా అవకాశం ఇవ్వడం వంటి అంశాలను గుర్తు చేసుకున్న మంత్రులు.

భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం

విశ్వంభర, తొర్రూరు: జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు గ్రామంలో పాలకుర్తి ఎంఆర్‌వో అధికారి పర్యవేక్షణలో భూ భారతి సదస్సులో రెవెన్యూ సమస్యలు భూ సమస్యలు తీర్చడానికి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.

భూభారతి చట్టంతో భూములకు భద్రత

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం

విశ్వంభర, ఆమనగల్లు: భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం అన్నారు. పట్టణంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం పాల్గొని మాట్లాడారు. భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ధరణి స్థానంలో కొత్తం చట్టం తీసుకొస్తామని చెప్పి కేవలం ఏడాది కాలంలోనే భూభారతి చట్టాన్ని చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణి వ్యవస్థ వల్ల అనేక అవకతవకలు జరిగాయని అన్నారు. రైతులకు న్యాయం జరగలేదన్నారు. ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, కానీ ఇప్పుడు భూభారతితో అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులను తీసుకుంటున్నారని ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఎమ్మార్వో లలిత, ఆర్ ఐ సంపత్ కుమార్, ధరణి ఆపరేటర్ శారద, మంజుల, ఆరిఫ్, మహేష్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి జాతర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ మండలం, మల్యాల గ్రామంలో గంగమ్మ తల్లి జాతర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, తెలుగు తమ్ముళ్లు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. సకాలంలో వర్షాలు బాగా కురిసి, ప్రతి ఒక్కరినీ అమ్మవారు చల్లగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం

- ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- చొప్పదండిలో రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన

విశ్వంభర, కరీంనగర్ : అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ. 2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే...చొప్పదండి మున్సిపాలిటీ లో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు ఈరోజు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది.

2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద (201516 నుండి 201920 వరకు) కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు అందించగలిగినం. 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్‌లు అందించాం. వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలిగినం. 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను మార్చుకోగలిగినం. అట్లాగే 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది.మన రాష్ట్రం విషయానికొస్తే.... అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్ర మోదీగారి ప్రభుత్వం కేటాయించింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినం. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు. అందులో భాగంగానే ఈరోజు చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 KL ELBR cum ELSR లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం. నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు ఎంతో దూరదృష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకాన్ని ప్రారంభించారు.వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల ల్యాండ్ కేటాయించలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది. ఇయాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమ్రుత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతోపాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్రప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏమన్నారంటే....

కేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

కాంగ్రెస్ హైకమాండ్ కీలక నిర్ణయం..

టీపీసీసీలో 96మంది నేతలకు కీలక పదవులు

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. 96మంది నేతలకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో కీలక పదవులు అప్పగిస్తూ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల టీపీసీసీలో ఐదు కమిటీలను ప్రకటించిన ఏఐసీసీ.. తాజాగా 27మంది నేతలకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 69మందికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించింది. దాదాపు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవులను కేటాయిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం జాబితాను విడుదల చేసింది. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలు, సూచనల మేరకు చేసిన మార్పులు, చేర్పుల జాబితాను కేసీ వేణుగోపాల్ విడుదల చేశారు. ఇందులో పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు చోటు కల్పించారు.

టీపీసీసీ ఉపాధ్యక్షులు వీరే..

టి. కుమార్ రావు
టి.రఘువీర్ రెడ్డి (ఎంపీ)
నాయిని రాజేందర్ రెడ్డి (ఎమ్మెల్యే)
డా.చిక్కుడు వంశీకృష్ణ (ఎమ్మెల్యే)
బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ)
బసవరాజు సారయ్య (ఎమ్మెల్సీ)
హనుమాండ్ల ఝాన్సీరెడ్డి
బండి రమేశ్
కొండూరు పుష్పలీల
కోట నీలిమ
బి.కైలాశ్ కుమార్
ఎన్. శ్రీనివాస్
ఆత్రం సుగుణ
గాలి అనిల్ కుమార్
చిట్ల సత్యనారాయణ
లకావత్ ధన్వంతి
ఎం.వేణు గౌడ్
కోటింరెడ్డి వినయ్ రెడ్డి
కొండేటి మల్లయ్య
ఎంఏ ఫహీం (సంగారెడ్డి)
ఎస్.సురేష్ కుమార్
బొంతు రామ్మోహన్
అఫ్సర్ యూసఫ్ జాహీ
నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్
గుమ్ముల మోహన్ రెడ్డి
సీహెచ్. సంగమేశ్వర్
టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వీరే..
వెడ్మ బొజ్జు
సీహెచ్ పర్నికా రెడ్డి
మట్టా రంగమయి
సీహెచ్ రామ్‌భూపాల్
ఏ సంజీవ్ ముదిరాజ్
బొజ్జా సంధ్యా రెడ్డి
మల్లాది రాంరెడ్డి
ఏ సదాలక్ష్మి
ఎం బాబీ స్వర్ణ కుమారి
దారా సింగ్ తాండూరు
జీ శశికళ యాదవ రెడ్డి
కత్తి వెంకట స్వామి
మహ్మద్ అబ్దుల్ ఫహీమ్
సంతోష్ కుమార్ రుద్ర
దుర్గం భాస్కర్
మహ్మద్ ఖాజా ఫక్రుద్దీన్
వి జగదీశ్వర్ గౌడ్
నరేశ్ యాదవ్
అల్లం భాస్కర్
గిరిజా షెట్కార్
కొప్పుల ప్రవీణ్ కుమార్
ఏ జంగారెడ్డి
కస్సా శ్రీనివాసరావు
బద్దం ఇంద్రకరణ్ రెడ్డి
పీసరి మహిపాల్ రెడ్డి
గజ్జెల కాంతం
ఎడుపుగంటి సుబ్బారావు
చకిలామ్ రాజేశ్వరరావు
ఈర్ల కొమరయ్య
ఏ రవి బాబు
నాగ సీతారాములు
సానేమ్ శ్రీనివాస గౌడ్
పృథ్వి చౌదరి వేముల
అంబడి రాజశేఖర్
డి డి వెంకట రాజ్
బొడ్డిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
పల్లె శ్రీనివాస్ గౌడ్
మహ్మద్ సబీర్ అలీ
కట్లా రంగారావు
పి శ్రీనివాస్ రెడ్డి
మాదు సత్యనారాయణ గౌడ్
తొపాజి అనంత కిషన్
వి రామారావు గౌడ్
అచ్యుత్ రమేశ్ బాబు
పెద్దనొళ్ల బాల మురళీ కృష్ణ (చిన్న)
ఎం రాజీవ్ రెడ్డి
ఆదంరాజు దేకపాటి
షమీమ్ అఘా
ఈవీ శ్రీనివాసరావు
మిథున్ రెడ్డి
అమోఘోత్ వెంకటేశ్ పవార్
రాయగిరి కల్పనా యాదవ్
రాజేశ్ కశిపాక
రహ్మత్ హుస్సేన్
పి ప్రసన్న కుమార్ శర్మ
మహ్మద్ అసదుద్దీన్
నందిమళ్ల యాదయ్య ముదిరాజ్
దైదా రవీందర్
ఉప్పల శ్రీనివాస గుప్తా
గడ్డం చంద్రశేఖర్ రెడ్డి
జీ నాగభూషణం
ధర్మారావు
నూతి సత్యనారాయణ గౌడ్
దుర్గా ప్రసాద్
సి వెంకట గోవింద్‌రావు
పెండ్లి శ్రీనివాసులు రెడ్డి

ముదిరాజ్ సంఘం నూతన భవనం ప్రారంభం

విశ్వంభర, సంగారెడ్డి : బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో నీలం మధు తన సొంత నిధులు 15 లక్షలు వెచ్చించి నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి గౌరవిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజ్ లను పాలనలో భాగస్వాములను చేశారని తెలిపారు. అందుకు ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఉదాహరణ అని కొనియాడారు. కాంగ్రెస్ చేపట్టిన బీసీ కులగణన ను బీసీలందరూ వినియోగించుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు రాజకీయంగా బలపడాలని సూచించారు. మనలో రాజకీయ చైతన్యం వస్తేనే మన బిడ్డలు రాజకీయంగా బలపడితేనే మన జాతులకు గుర్తింపు వస్తుందని స్పష్టం చేశారు. ముదిరాజ్ ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లానని త్వరలో ఆ సమస్యలు పరిష్కారం చేసుకుందామన్నారు .ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వీర్నల సత్యనారాయణ,ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ,మాజీ ఎంపీటీసీ మహేష్,నీరుడి కృష్ణ, నర్సింలు,అశోక్,అన్వర్ పటేల్,మహేష్, శ్రీనివాస్, జాకీ, మల్లేష్, నర్సింలు, కాంగ్రెస్ శ్రేణులు,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం

విశ్వంభర, సూర్యాపేట: ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం అనంతరం బస్సులో ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, మందుల శామ్యూల్,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,వ్యవసాయ కమిషన్ సభ్యులు వెంకన్న, ఇతర ముఖ్య నేతలు ,అధికారులుమంత్రి పొన్నం ప్రభాకర్చుట్టుముట్టు సూర్యాపేట నత్తనడుమ నల్లగొండ అని సూర్యాపేట కు ఉన్న ఖ్యాతిని గుర్తించి సూర్యాపేట కు 79 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించడం జరిగింది. 45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకోవడం జరిగింది.

సీజనల్ వ్యాధులు రాకుండా

పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలి

మున్సిపల్ కమీషనర్.బి.శ్రీనివాస్

విశ్వంభర, సూర్యాపేట: రానున్న వర్షా కాలం దృష్ట్యా ప్రజలు తమ పరిసరాలలో,ఇండ్లలో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగాఉంచుకోని సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలి అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు,సోమవారం రోజున 100 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డు నెంబర్ 8 విలీన గ్రామ పంచాయితీ కుసుమ వారి గూడెం నందు సమావేశము నిర్వహించుట జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇంటి యజమానులు తమ ఇండ్ల లోని చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి అని, మురికి కాలువల లో రోడ్ల పై చెత్త వేయవొద్దు అని ర్యాలీ నిర్వహించారు,వీధి కుక్కల పట్ల జాగ్రత్త వహించి చిన్న పిల్లలను కుక్కల వొద్దకు వెళ్లకుండా చూడాలి అన్నారు, పెంపుడు కుక్కలకు టీకా లు వేయించి మెడకు బెల్ట్ ఏర్పాటు చేయాలి అన్నారు,అనంతరం వార్డ్ కు నీటిని సరఫరా చేయు పైపు నుండి నీటిని తీసుకొని క్లోరినేషన్ టెస్టింగ్ చేశారు, నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయంసహాయక సంఘముగా ఏర్పాటు చేసుకొనుటకు ప్రతిపాదనలు తీసుకున్నారు,చిరు వ్యాపారులను గుర్తించి వారిని స్ట్రీట్ వెండర్ గ్రూప్ గా తయారు చేసుకొన వలసిందిగా ప్రోత్సహాయించి దీని వల్ల జరిగే లాభాలను ,ఉపయోగాలను వివరించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ.సత్యారావు , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, వార్డ్ అధికారి యాశ్వంత్ దొర , సయ్యద్ సమ్మి, టీఎంసీ శ్వేత,గుండు నాగరాజు, జవాన్ శ్రవణ్ మెప్మా సిబ్బంది,పారిశుద్ధ్య ,నీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశ్వంభర, సూర్యాపేట: లయన్స్ క్లబ్ అఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారు తుంగతుర్తి లో సోమవారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో 22 మంది ని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్ , ఆర్గనైసింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్ , ట్రెసర్రర్ చిలుముల శ్రీనివాస రెడ్డి,గుడిపూరి వెంకటేశ్వర్లు,మేనేజర్ తల్లాడ మల్లికార్జున్ , డాక్టర్ క్రాంతి, విజన్ టెక్నాషియన్ బంగారు స్వాతి, క్యాంపు ఇంచార్జి వీరంద్ర చారీ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

-వ్యవసాయ, పోలీసు శాఖ అధికారుల సంయుక్తంగా తనిఖీ

విశ్వంభర, మెదక్ ప్రతినిధి : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కేంద్రంలోని మెదక్ వ్యవసాయ అధికారులు హెచ్చరించారు.సోమవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోనీ విత్తనాల షాపులను వ్యవసాయ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి సంయుక్తంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని షాపు యజమానులను హెచ్చరించారు. రైతులందరూ తప్పనిసరిగా విత్తనాలకు సంబంధించిన రశీదులను తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నఖిలి విత్తనాలు, ఎరువులు అమ్మితే అట్టి వారిపై కఠిన చర్యలు, కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయనిర్మల, మెదక్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మెదక్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అమర్, పట్టణ వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

హైదరాబాద్ లో క్యాబినెట్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు అండ్ మాజీ sc అండ్ st మైనారిటీ ఎంపీటీసీ పోరం రాష్ట్ర అధ్యక్షులు బొల్లి స్వామి ,. ఇంజపురి కుమార్ ,చిప్ప మణి వర్మ తదితరులు